క్లుప్తంగా

సీఎంను కలిసిన నీలం మధు



సీఎంకు పూల మొక్కను అందజేసిన నీలం మధు

పటాన్‌చెరు: దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్క అందించి, సీఎంకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించి 60 రోజుల్లో పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని తీసుకున్న నిర్ణయంపై నీలం మధు హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయంగా అవకాశం కల్పిస్తూ సామాజిక న్యాయం దిశగా పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి బీసీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా పథకాలను ప్రచారం చేస్తానన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మధు తెలిపారు.

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దసరా శుభాకాంక్షలు



ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెడుపై మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగ జరుపుకొంటున్నామన్నారు. చెడు ఎంత శక్తివంతమైనా సరే అంతిమ విజయం మంచినే వరిస్తుందని తెలిపారు. ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో పండుగ నిర్వహించుకోవాలన్నారు.

అమ్మవారికి పూజలు



విరాళాన్ని అందజేస్తున్న సీడీసీ చైర్మన్ రాంరెడ్డి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పెద్దాపూర్ కాళికా మాత ఆలయంలో సంగారెడ్డి సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు ఆలయం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.21 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పురాతనమైన ఈ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన్న, మాజీ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మల్లేశం, నాయకులు కొమురయ్య, భిక్షపతి, సందీప్ గౌడ్, ప్రకాశ్, కృష్ణ, అరుణ్ యాదవ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావం పెరగాలి



దీక్ష విరమణ చేస్తున్న సంగ్రామ్ మహరాజ్

కల్హేర్(నారాయణఖేడ్): గిరిపుత్రులు భక్తిమార్గంలో నడుచుకోవాలని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహరాజ్ హితబోధ చేశారు. నిజాంపేట మండలం బల్కంచెల్క తండా (భక్తిధాం తండా)లో శుక్రవారం గిరిజనులు భవానీ మాత దీక్షలు విరమణ చేశారు. విశ్వపాలిని భవానీ సమేత సేవాలాల్ మహరాజ్ మహ మందిరంలో ధర్మకర్త, మేడ్చల్ జిల్లా రవాణ శాఖ అధికారి మూడ్ కిషన్ లలిత దంపతుల ఆధ్వర్యంలో 41 రోజుల దీక్షలు విరమణ చేశారు. కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. మందిరం వద్ద హోమం, హారతి, ఇతర కార్యక్రమాలు చేపట్టారు. తండాలో భక్తిపారవశ్యం నెలకొంది. సంగ్రామ్ మహరాజ్ ప్రవచనం చేశారు. సంగ్రామ్ మహరాజ్‌ను పూర్ణ హుతితో స్వాగతం పలికారు. తండా ప్రముఖులు కాట్రోత్ జైల్‌సింగ్, రాములు, శంకర్, సవాయ్‌సింగ్ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు



క్రీడాకారులతో నిర్వాహకులు

వట్‌పల్లి(అందోల్): బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని అందోల్ మండలం కోడెకల్‌లో శుక్రవారం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో 5 జట్లు పాల్గొనగా పోటీలను నిర్వహించారు. అనంతరం శివాజీ యూత్ ప్రథమ, స్టార్ యూత్ ద్వితీయ స్థానం పొందగా నిర్వాహకులు బహుమతులను అందజేశారు. త్రిషమ్మ యువసేన ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాణిక్యం సహకారంతో టోర్నీ నిర్వహించారు.




సదాశివపేట: వాసవి కన్యకాపరమేశ్వరి మందిరంలో..



రాయికోడ్: దుర్గాదేవి రూపంలో ..



మునిపల్లి(అందోల్): ఖమ్మంపల్లిలో మహిషాసురమర్దినిగా...



పుల్‌కల్: సింగూరులో దుర్గాదేవిగా..



వట్‌పల్లి(అందోల్): మహిషాసుర మర్దిని అలంకరణలో..



సంగారెడ్డి టౌన్ : ఇస్మాయిల్ ఖాన్ పేట భవానీ మాత మహాక్షేత్రంలో..



జిన్నారం(పటన్‌చెరు): గాజుల అలంకరణలో భద్రకాళి అమ్మవారు



కంగ్టి: బాన్సువాడ గ్రామంలో..

మహిషాసుర మర్దిని.. రమ్యక పర్దిని..

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయాలు, మండపాల్లో అమ్మవారు వివిధ రూపాల అలంకరణలో కనిపిస్తున్నారు. శుక్రవారం మహిషాసుర మర్దిని రూపంలో దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మొక్కులు తీర్చారు. నిర్వాహకులు అన్నదాన వితరణ గావించారు.



నారాయణఖేడ్ అమ్మవారిని దర్శించుకుంటున్న ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి



సదాశివపేట: గాంధీచౌక్‌లో..



సదాశివపేట: రజకకేరీ అమ్మవారి మందిరంలో..



జహీరాబాద్: కిటకిటలాడుతున్న భవానీ మాత మందిరం

భెల్‌లో ఆయుధ పూజ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్‌ఈఎల్ పరిశ్రమలో శుక్రవారం ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. వివిధ బ్లాక్‌లో జరిగిన ఆయుధ పూజలో భెల్ ఈడీ కేబీ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జీఎం(హెచ్‌ఆర్) శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఆయుధ పూజలో భెల్ ఈడీ కేబీ రాజా తదితరులు

పోలీస్‌స్టేషన్‌లోను

పటాన్‌చెరు టౌన్: దసరా పండుగ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. పటాన్‌చెరు ఎస్‌ఐలు వెంకట్ రెడ్డి, అభిమాని సింగ్, అంబరయ్య, ఆసిఫ్ అలీ, కుర్షిత్ సిబ్బందితో కలిసి సీఐ ప్రవీణ్ రెడ్డి, క్రైమ్ సీఐ రాజు ఆయుధాల సామగ్రికి పూజలు చేశారు. వాహనాలకు సైతం వేద పండితులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సామాజిక పరివర్తనకు ఆర్‌ఎస్‌ఎస్ ప్రాధాన్యం



ధ్వజానికి వందనం చేస్తున్న మాజీ ఎంపీ బీబీ పాటిల్

జహీరాబాద్: ఆర్‌ఎస్‌ఎస్ అంచలంచెలుగా ఎదుగుతూ సామాజిక పరివర్తన తీసుకురావాలనే లక్ష్యంతోనే ఎదిగిందని మాజీ ఎంపీ, బీజేపీ నాయకుడు బీబీ పాటిల్, ఆర్‌ఎస్‌ఎస్ సహ ప్రాంత ప్రచారక్ కల్పగూరు ప్రభుకుమార్ అన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జహీరాబాద్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) పథ సంచలన్ కార్యక్రమం నిర్వహించింది. శుక్రవారం మార్కండేశ్వర ఆలయం నుంచి పథ సంచాలన్ ప్రారంభమైంది. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా తిరిగి ఆలయం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, ఆర్‌ఎస్‌ఎస్ నేతలు రూట్‌మార్చ్‌లో పాల్గొన్నారు. అనంతరం ప్రభుకుమార్ మాట్లాడుతూ 1925 సంవత్సరం విజయదశమి రోజున కొంతమంది కార్యకర్తలతో సంఘం ప్రారంభమైందన్నారు. విజయదశమి సందర్భంగా శత జయంతి ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతోందన్నారు. భారతదేశం పూర్వ వైభవస్థితికి చేరుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. పథసంచాలన్‌లో 500 మందికి పైగా స్వయం సేవకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘ్ నాయకులు నవల్‌కిషోర్ సారడా, సురేశ్‌కుల్‌కర్ణి, మహేశ్, బోయిని శ్రీనివాస్, మంగలి విఠల్, తపస్ జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి, వివిధ క్షేత్రాల సంఘ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తా చాటాలి



విన్నర్ టీంకు కప్పును అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్: క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి ఆకాంక్షించారు. ఖేడ్ తహశీల్ గ్రౌండ్‌లో పట్లోళ్ల కిష్టారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహించిన నారాయణఖేడ్ ప్రిమియర్‌లీగ్ క్రికెట్ టోర్నీ శుక్రవారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై విజేతగా నిలిచిన స్పైస్ డాక్టర్ టీంకు రూ.50 వేలు, రన్నర్‌గా నిలిచిన వామ్‌అప్‌టీంకు రూ.25 వేల చెక్కులు, కప్పులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీకేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో సైతం టోర్నీలు నిర్వహించాలని సూచించారు. క్రీడాకారులకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు సుధాకర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్‌పాటిల్, కౌన్సిలర్లు వివేకానంద్, హన్మంతు, సద్దాం, ముజమ్మిల్ పాల్గొన్నారు.

మాజీమంత్రి హరీశ్‌రావు చేయూత



రాంపాల్ నాయక్‌కు బొకే అందజేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

నారాయణఖేడ్: ఖేడ్ మండలం పలుగు తండాకు చెందిన రాంపాల్ నాయక్‌కు హాస్టల్ ఫీజు నిమిత్తం రూ.1.35 లక్షలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అందజేశారు. శుక్రవారం రాంపాల్ నాయక్ తోపాటు అతడి తల్లిదండ్రులు శంకరానాయక్, సక్రిబాయి హైదరాబాద్‌కు వెళ్లి హరీశ్ రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాంపాల్‌కు పుష్పగుచ్ఛం అందించి హరీశ్‌రావు అభినందించారు. బాగాచదువుకుని పేదలకు వైద్యం అందించాలని సూచించారు. అయితే నాయక్‌కు మూడేళ్ల కిందట ప్రభుత్వ కళాశాలలో వైద్యసీటు వచ్చింది. హాస్టల్ ఫీజు చెల్లించలేని పరిస్థితి ఉందని తెలుసుకొని అప్పటికే రెండేళ్లకు గాను రూ. 2.40 లక్షలను అందజేశారు. వారి వెంట జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు రవీందర్ నాయక్ ఉన్నారు.

విజయదశమి ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నారాయణఖేడ్: పట్టణంలో ప్రతీయేడులాగే ఈ ఏడాది కూడా విజయదశమి వేడుకలు నిర్వహించేందుకు షెట్కార్ కుటుంబసభ్యులు తహశీల్ గ్రౌండ్‌లో శుక్రవారం ఏర్పాట్లు చేస్తున్నారు. తహశీల్ గ్రౌండ్‌లో రావణదహనం, తాత్కాలిక జమ్మివృక్షం, ఆహ్లాద కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పట్టణానికి చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొంటున్నందున బారికేడ్లతోపాటు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. ఆయా పనులను పీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, కౌన్సిలర్ వివేకానంద్, నాయకులు కొండల్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.



అశ్వత్థ పత్రంపై అమ్మవారి చిత్రాలు

నారాయణఖేడ్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు, దసరా వేడుకలను పురస్కరించుకొని ఖేడ్‌కు చెందిన ప్రముఖ లీఫ్ ఆర్టిస్ట్ రాగా.. ఆకులపై దుర్గామాత చిత్రాలను చిత్రీకరించాడు. అశ్వత్థ పత్రాలపై మహిషాసురమర్దిని, దుర్గామాత, రావణ సంహారం చిత్రాలు ఆకట్టుకున్నాయి.

ఘనంగా కుంకుమార్చన

నిజాంపేట(మెదక్): నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజైన శుక్రవారం అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.